# మహాదేవుని కొలిచే పరమ పవిత్ర కార్తీక మాసం

కార్తీక మాసం, మహా దేవుని, మహా విష్ణువులిద్దరినీ కలసి పూజించే, శ్రీ హరి మాసం.

శ్లో|| "మహిమ్నః పారంతే, పరమ విదుషో,

యద్య సదృశా" అని పుష్పదంతాచార్యులు శ్రీ మహాదేవుని కీర్తించారు. దీని అర్ధమేమంటే ఓ మహాదేవా నీ మహిమ అనంతమైనదే'. నీ గురించి బ్రహ్మాదులకే తెలియదు. ఇక, నేనెంతటి వాడను? ఆనంద్దైకమయ స్వరూపులు. శ్రీ మహాదేవులు. తపః సిద్ధి సంపన్నులైన ఋషులు, ఆత్మ జ్ఞానులు, సిద్ధ పురుషులే మిక్కిలి వినమ్ర భావంతో శంకర భగవానుని ముందు, ఒదిగి ఒదిగి, వినయంతో ఉంటారు.

భక్తుడికి- వినయమే ప్రధానంగా కావలసినది. అది లేకుండా, ఎంత చేసినా, దైవానుగ్రహం అంత త్వరగా లభించగలదా? కాంతి చూపుతో, మన్మదుని భస్మం చేసిన మహా యోగ యోగేశ్వరుని, ముందు, ఓ మనసా నీ సామర్ధ్యము ఎంత? మనసా, మహాదేవుని అహం విడిచి కొలువు.

సముద్ర జలాలలో స్నానం చేసి, ఆ సముద్ర జలాలతోనే సముద్రుని అర్ఘ్యమిస్తే ఎలా ఉంటుందో, ఓ మహాదేవా, శివ శక్తి రూపా, మీరిచ్చిన, వాక్కులతో మీకు, వాక్కుల కుసుమాలతో మీకు పూజ చేసే భాగ్యం ప్రసాదించమని వినయం తో వేడుకుంటున్నాను.

బ్రహ్మ దేవులు, శ్రీ మహాదేవుల వారితో ఇలా అంటున్నారు. "హే! మహాదేవా, నా చిన్న బుద్ధి మేరకు, అనంతుడవైన నిన్ను, స్తుతిస్తాను". అంటారు.

పరమేశ్వరా, ఆ పరదేవత నీ కోసం ఘోర తపస్సు చేసి నిన్ను మెప్పించి, నీకు అర్ధాంగిని అయినది. అలాటి తపస్సులు చూచిన మీకు, నా భక్తీ ఏ పాటిది? తేనే త్రాగిన నోటికి, చెడు నీరు అందించినట్లుంది నా ప్రార్ధన. నా భక్తి. దేవా, మహాదేవా, మమ్ము మన్నించుము.

కార్తీక మాసము – నవంబరు 15 నుండి 11.30 నుండి ప్రారంభమగుచున్నది. ఈ నెల రోజులు, ప్రతి దినము, 3 రుద్రాభిషేకములు, (ఉదయం, మధ్యాహ్నము, సాయంకాలమూ, 3

సార్లు అభిషేకాలు జరుగనున్నవి. 15 వ తేది నవంబర్, ఉదయం 11.23 వరకే అమావాస్య ముగిసి, 11.24 నుండి, కార్తీక మాసం పాడ్యమి ఘడియలు వచ్చుచున్నవి. ఈ రోజులలో, తరుచూ మానవులు ఎదుర్కొనే, తీవ్ర మానసిక, శారీరక వత్తిడుల నుండి బయట పడేందుకు, కార్తీక మాసంలో, శివారాధన, అత్యంత శుభ ప్రదమైనది.

కార్తీక మాసంలో, వేకువ జామున స్నానం చేస్తారు. దీని వలన స్వీయ నియంత్రణ, అనే ఒక దివ్య సాధనం అందించేదే, 'శివ పూజ' అనగా, ఇంద్రియములు మనస్సు, అదుపులో ఉంచబడుతుంది. మనస్సు, మహాదేవునిపై నిలుపబడుతుంది. ఇపుడు జీవితంలో సమతుల్యత లేదు, ఇది ఎలా వస్తుందంటే, కార్తీక మాసంలో, స్వీకరించే ఆహారము, పని, నిద్ర, స్వకర్మ ఆచరణ, దీని ద్వారా ఆచరణ, సమతుల్యతను ప్రసాదిస్తుంది.

**<u>ఈనాటి మన మానవ జాతి సమస్య ఏమిటి?</u>**

1. మితి మీరిన స్వార్థము, 2. మానవ జాతిలో నైతిక విలువల పతనము, 3. తాను చేసే పని పట్ల అంకిత భావము లేకుండుట, 4. విపరీత నిర్లక్ష్యము, 5. టైములో ఏ పని పూర్తి చేయలేక వత్తిడికి గురి కావటము, 6. అశాంతి, అభద్రత, అనారోగ్యాలు, ప్రధానంగా, మానసిక అనారోగ్యాలు 7. ముందున్న ఏ చిన్న సమస్యను, పెద్ద సవాళ్ళను ఎదుర్కోలేక పోవటం – బయపడిపోవటం, 8. ప్రణాళిక రూపు కల్పన చేయలేక పోవటం, 9. అందుకే జీవితం బహు కఠినతరంగా మారినట్లు, మానవులకి, అశాంతి కలిగింది.

మానవులలోని సమర్థతను, సమర్థవంతమైన నిర్వహణను మేల్కొలిపేది, 'శివారాధన'. ఈ దైవారాధన గొప్ప శాంతి నిస్తుంది.

## <u>మహాదేవుని కృపారసమే – ఘనీభవించిన కైలాసగిరి</u>

ఈ కైలాస గిరి ఒక గొప్ప మహా కల్ప వృక్షం. ఆపద కాలంలో స్మరించినా, మహాదేవుని పూజించినా జలజలా ఒక మామిడి పండ్ల చెట్టు నుండి, మామిడి పండ్లు రాలిపడినట్లు ఒక పెద్ద పెనుగాలికి, శ్రీ మహాదేవుని "దయ" అనే ఫలాలు వర్షిస్తుంది. ఆ మహాదేవుని అత్యంత ప్రీతికరమైన మాసం, కార్తీక మాసం. ఈ మాసమంతా, శివ భక్తులు వేకువ జామున, 3 గం. లేచి, గంగా, గోదావరి, కృష్ణా నది, సింధు నది, కావేరి, యమునా నది, నర్మద, త్రివేణి

సంగమం వీనికి వెళ్లి, వేకువ జామున, పవిత్ర స్నానాలు, ఆచరించి, పిదప, శివారాధన, రుద్ర పఠనం, రుద్రాభిషేకాలు, బిల్వ పత్రార్చనలు, శివ పంచాక్షరీ మంత్ర జపము. ఇలాగ ఆరాధనలు చేసుకొని, 95% మంది, యావత్ దేశము శివ భక్తులు, స్వామి వారి పై ప్రేమతో భక్తితో, ఆహారం స్వీకరించక ఉపవాసం ఉంటారు. రాత్రికి ఒక్క సారి ఆహారం తీసుకుంటారు. అదియు, పరమ సాత్విక ఆహారము స్వీకరిస్తారు. ఈ నెలంతా స్వామి వారికి ప్రియమైన మౌనం పాటిస్తారు.

శ్రీ అరుణాచల మహాదేవుడు, సకల కళ్యాణ, గుణ సంపన్నులు, ఆ స్వామి వారిలో, జ్ఞానం, బలం, మహాదైశ్వర్యం, శక్తి, దివ్య తేజస్సు, అనేక దివ్య గుణ సంపదలు, ఎన్నో ఉన్నవి. కానీ, శ్రీ స్వామి వారి దయా గుణం, అన్ని దివ్య గుణాలను మించినది.

ఆ దయయే లేనిచో, తక్కిన గుణాలు ఎన్ని ఉన్నా, అంత మంచి గుణాలు సైతం, దయ లేని మనస్సు వల్ల, ఆ మంచి సైతం, దోషాలుగా మారిపోవును. ఈ సం. 2020, ఎన్నడూ లేని విధంగా, 3 మహా కాల సర్ప గండముల దోషములతో, చాలా కష్టభూయిష్టంగా నడుచుచున్నది. కోవిడ్ 19. ని ఆపాలంటే. దైవ శక్తి తప్పక అవసరమై యున్నది. అందుకే ఈ కార్తీక మాసం, నిత్యాభిషేకాలు, 90 అభిషేకాలు, ప్రతి సాయంకాలం 7-30 గం. నిత్యం రుద్ర హోమం, శాంతి హోమాలు జరుగబోవుచున్నవి. ఈ 30 రుద్ర శాంతి యజ్ఞాలు, 90 రుద్రాభిషేకాలు, కార్తీక పౌర్ణమి, ప్రత్యేక శివ యజ్ఞం, ఇవన్నియు, లోకంలో, ఎన్నో ఎన్నో లక్షలాది ప్రాణులను మరియు మానవులను, ప్రాణ గండాల నుండి, రక్షించటము లో సంశయం లేదు. నవంబర్ అమావాస్య 11-24 ఉదయం ముగిసి, 11.25 నుండి కార్తీక శుద్ధ పాడ్యమి ప్రారంభమవుతుంది.

<u>నవంబర్ -16 వ తేది – I కార్తీక సోమవారం</u> – వెరీ స్పెషల్ పూజలు, అభిషేకాలు శ్రీ రుద్ర హోమాలు జరుగును.

నవంబర్ 23 వ తేది – నవమి – శతభిష నక్షత్రంలో జరిగే శ్రీ రుద్రాభిషేకాలు ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం జరుగును. రాత్రి 7.30, ప్రతి రోజు రుద్ర హోమము జరుగును.

(Note: ప్రతి రోజు రుద్ర హోమానికి ముందు శ్రీ గణేశ హోమము, శ్రీ నవగ్రహ శాంతి హోమము జరుగును)

దీపావళి మరునాడు శ్రీ కేదార్ నాద్ గౌరీ దేవి వ్రతం పండుగ.

16 వ తేది – బలి పాడ్యమి పర్వ దినం. వృశ్చిక రాశి సంక్రమణము – సా. 6.15 కి

17 వ తేది నవంబర్ – త్రిలోచనీ శ్రీ గౌరీ దేవి వ్రతము.

18 వ తేది, నాగుల చవితి. (నాగ దోషములు నివారణకు ప్రత్యేక పూజ)

19 వ తేది, అనూరాదా కార్తె రాత్రి – 1.05 ప్రారంభమవుతుంది. అనురాధ నక్షత్ర జాతకులు, వారి నక్షత్రం పైన, ఈ నెలలో శాంతి పూజలు చేసుకోవటం శ్రేష్టం. పూర్వాషాడ నక్షత్రం వారికి ఈ దినం జరిగే ప్రత్యేక హోమము, చాలా దోషాలు తొలగిస్తుంది.

20 వ తేది షష్టి తిధి – శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ప్రత్యేక మహా పూజ, ప్రత్యేక హోమము. కాల సర్ప దోష నివారణకై ప్రత్యేక స్కంద షష్టి పూజలు ఉత్తరాషాడ నక్షత్రం ఈ రోజు ఉన్నది; వీరికీ గాక, అన్నీ నక్షత్ర వారికి, ఈ సుబ్రహ్మణ్య హోమము, దోష ప్రభావములు తగ్గించుటయే గాక, ధన వృద్ధిని ప్రసాదించును. శ్రీ స్కంద మూల మంత్రం తో ప్రత్యేక నాగ దోష నివారణకై హోమం జరుగును.

21 వ తేది. సప్తమీ తిధి, శ్రవణా నక్షత్రం- శనివారం:

శ్రవణా నక్షత్రం శని వారం వస్తే, గొప్ప ధన యోగము, అదృష్ట యోగం, ఐశ్వర్య యోగం ఇస్తుంది. దీనిని కోటి శనివార శివ వ్రతం అంటారు. ఈ వ్రతం, కోటి సోమవారాలు, శ్రీ శివ వ్రతం చేసిన అమోఘ ఫలితం ప్రసాదిస్తుంది. ఈ దినం కోసం, శివ భక్తులు, సాధకులు, యోగులు, ఋషులు, నిరీక్షిస్తుంటారు. ఈ యోగం సమయంలో చేయు శివారాధన అత్యంత శ్రేష్టమైన, హృదయ స్వచ్చతను, ఈశ్వరుని మహా కృపను ప్రసాదిస్తుంది. డివైన్ మదర్ పార్వతీ దేవి, ఇలా, కోటి శనివార, కోటి సోమవార తిధులలో, ఈశ్వరుని ధ్యానించి, సేవించి, పూజించి, చివరికి ఈశ్వరున్నే పొందినది. సాధకులకు గొప్ప పుణ్య దినం ఇది. ఈ దినం మాసం పాటించండి. శివ లింగం ముందు 2 తెల్ల వత్తులు దీపాలు వెలిగించండి. పంచామృతాలతో, శాస్త్రోక్త రీతిలో, హోమం మీ పేర చేసుకున్న వారికి గొప్ప యోగం

సిద్ధించును. వారి ఆధ్యాత్మిక సాధనలు, చాలా సులభతరంగా, ఉన్నత శిఖరాలు అందుకొనును. ఈ మాసంలో ఏం చేసినా, అన్నీ శివ సేవకే. ఈ దినం చాలా చాలా ప్రత్యేకమైన దినం. ఈ మాసమంతా అపూర్వమూ, ఆనందప్రదమైన మాసం. కార్తీక మాసంలో వెన్నెల, తేట తెల్లగా అమృత కిరణాలు వర్షిస్తుంది. పుచ్చ పువ్వులా, పిండి ఆరబోసినట్లు, ఉండి, కార్తీకం, చలి మొలకను పులుముకొని వస్తుంది. పైగా, హరికి, హరునికి ఇద్దరికీ కలిసి పూజలు జరుగుతాయి. ఈ మాసం శ్రీ మహాదేవునికి ఎంత ప్రీతికరమైనదో, శ్రీ మహా విష్ణువునకు అంతే ప్రీతికరమైనది. అతి గొప్ప సోమవారాలతో, అతి గొప్ప ఆదివారాలతో అలలారే మహత్తర సందర్భం. ఇది భక్తీ శ్రద్ధలున్న వారి 1 నెల ఉపవాస మాసం.

**22 నవంబర్ – అష్టమి – ధనిష్ఠ నక్షత్రం:** కార్తీక మాసంలో, కార్తీక దీపాలు పెట్టి, ఆ దీపాలన్నీ మహాదేవునికి అంకితం చేయబడుతాయి. సూర్యాస్తమయం వేళకు, ప్రతి హిందువుల గృహాలలో, కార్తీక దీపాలు, నిండుగా కళ కళ లాడుతూ వెలుగుతుంటాయి. ఇక శివాలయాలలో భక్తులు విచ్చేసి, వేలకు వేలు గ అందరూ, ఈ నెల అంతా ప్రతి రోజు దీపాలు వెలిగిస్తారు.

శ్లో|| శ్రీ శైల శిఖరం దర్శనాత్
జననాత్ కమలాలయే
స్మరణాత్ అరుణాచలె
కాశ్యాంతు మరణాన్ ముక్తిః||

దీపాలు వెలిగిస్తూ, అరుణాచల పర్వతమే ఒక పరం జ్యోతి స్వరూపం, వారు ఎక్కడున్నా, తమ గ్రామంలో ఉన్నా, 'అరుణాచలా ' అని ఒక్క సారి పిలిస్తే, 3 కోట్ల సార్లు, 'ఓం నమః శివాయ' అని స్మరించిన జపించిన ఫలితం మహాదేవులు ప్రసాదిస్తారు. అంటే ఈ అరుణాచలేశ్వరుడు ఎంత కారుణ్య మూర్తో అర్థమవుతుంది.

అరుణ గిరికి ప్రదక్షిణం చేస్తే సాక్షాత్ ఆ మహాదేవునికి ప్రత్యక్షంగా ప్రదక్షిణం ఆచరించి నట్లే అగును. భక్తులు, తమ తమ ఊర్ల నుండే మానసికంగా, వారి సమీప శివాలయాలు

దర్శించి దీపాలు వెలిగించి, అరుణాచలునికి, ప్రదక్షిణం చేసినట్లు భావిస్తూ తమ వూరి లోనే, గుడికి ప్రదక్షిణం చేయుదురు.

జీవితంలో, గురువు బలం లేకపోయినా, శని దశ నడుస్తున్నా, చంద్ర గ్రహం అనుకూలంగా లేక, మానసిక వేదన భరించలేకున్నా, కుజ దశ, బాగా కష్ట కాలం, అనారోగ్యం, అవమానాలు, నిందలు కలిగిస్తున్నా, శక్తి పీఠాలకు,శివాలయాలకు వెళ్లి, కార్తీక సోమవార అభిషేకాలు సాయంకాలం హోమాలు చేయించుకొనుట చేత, మృత్యు ప్రదమైన తీవ్రంగా బాధించే అనారోగ్య సమస్యలకు శ్రీ మృత్యుంజయ హోమం, రాహువుతో అనుబంధంగా ఉన్న, తీవ్ర పరిణామాలు, మృత్యు దోషాలకు, యుగ యుగాలుగ భారత దేశం, అందరికీ శివాభిషేకం, శ్రీ శివ రుద్ర హోమము ఒక గొప్ప రేమేడిగా ప్రసాదించినది.

**23 నవంబర్ – నవమి – శతబిష నక్షత్రం:** ఈ శతభిష నక్షత్రం ఈ రోజు వచ్చినవారు, ఈ గొప్ప అవకాశం వదులుకోకుండా, తన పేరు మీద, తన నక్షత్రం మీద, చికాకులు, తీవ్ర అనారోగ్యాలు వివాహం ఆలస్యం కావటం, చేతిలో ధనం నిలబడక పోయినా, నిత్యం ఈ మాసమంతా శ్రీ మహాదేవుల శివారాధన చేయటం వలన దోషం తీవ్రంగా ఉన్నపుడు శ్రీ సుబ్రహ్మణ్య పూజలు చేయించటము, బుధ గ్రహ దోషం ఉన్నపుడు, దేవునికి కల్యాణం జరిపించటం ఇవి అంతులేని శుభాలు తెచ్చి అదృష్టవంతుల్ని ఒక్క సారిగ చేస్తాయి; అన్ని కోట్ల దోషాలు

1. రాహు దోష నివారణకు – 18 భుజాల దేవి దుర్గ తల్లిని ఆరాధించాలి.
2. కేతువు తీవ్ర దోష నివారణకు – శ్రీ గణపతిని 108 మోదుకలతో హోమం చేసి, 11 ప్రదక్షిణాలు, నవగ్రహాలకు చేయుట వలన, కనీసం కొంతలో కొంతయినా, శాంతి కలుగును.

ఈ సందర్భంగా యావత్ భారత దేశంలో, ప్రతి శివాలయంలో, ఆకాశ దీపాలను, ధ్వజ స్తంభాలకు, వెలుగు, పతాకాలుగా ప్రతి నిత్యం వెలిగించి, అలంకరించి శ్రీ మహాదేవునికి సమర్పింతురు.

మారేడు దళాలు: ఈ మాసం మహాదేవుని ఎంత ముఖ్యమో, మారేడు వృక్షాలు మహాదేవుని మెప్పించుటకు కొత్త చిగురు దళాలు, మిక్కిలి తాజాగా కళ కళ లాడుతూ

శివాకృతమై, కొత్త కళలతో పులకరించి పోతుంటాయి. జువ్వి పువ్వులు అరణ్యమంతా నిండుగా వికసించి, శివుని కంఠాన పూల మాల అలంకంరించ బడుటకు ఎప్పుడెప్పుడా అని నిరీక్షిస్తుంటాయి. ఈ దినం, నవగ్రహాల స్తోత్రాలు, కనీసము 11 సార్లు చేయటం చాలా శ్రేష్టము. శ్రీ విష్ణు మూర్తి, సృష్టి పరిపాలకుడు, తన పరిపాలనకు, అనుచరణలుగా ఈ నవగ్రహాలు పని చేస్తుంటారు. ఈ కార్తీక మాసంలో, శ్రీ హరి హరులిద్దరిని సేవించి, పూజించటం సర్వ అభివృద్ధులు ప్రసాదిస్తుంది.

**<u>24 నవంబర్ – దశమి – పూర్వాభాద్రా నక్షత్రం:</u>** శ్రీ ఆరోగ్య వ్రత దినము. ఈ దినం శ్రీ యాజ్ఞ వల్క్య మహర్షి జయంతి. ఈ కార్తీక ఈ మాసంలో గోమాతల పొదుగులు, శివలింగ క్షీరాభిషేకాలకు పొంగులు వారుతూ ఉంటాయి. ఈ మాసంలో భూదేవి మీద ప్రకృతి మాత, రమణీయంగా, కమనీయంగా, ఫలవృక్షాల భారాలతో నిండి ఉంటుంది.మానవులలో ఎవరి కి ఆరోగ్యంలో – అతి ముఖ్యంగా తీవ్ర సమస్యలతో బాధపడుతుంటారో, వారి కోసం ఒక ప్రత్యేక ప్రత్యేక కార్యక్రమము జరుగుతుంది. 'శ్రీ మృత్యంజయ పాశుపత హోమం'జరుగుతుంది. దీని వలన, అపమృత్యు దోషం ఉండి, ఘోర ప్రమాదాలు జరగనివ్వక ఆపే శక్తి ఈ అద్భుత హోమ రాజమునకున్న ది.

శివాలయాలలో,దేవీ శక్తి పీఠాలలో, యజ్ఞాలు, అభిషేకాలు, మంత్రాలు, జపాలు, అన్న దానాలు, బీదలకు వస్త్ర దానాలు, జరుగుతుంటాయి. లక్షల కోట్ల మంది భక్తులు, ఆలయాలలో దీపాలు వెలిగిస్తారు.

ప్రతి శివాలయంలో కనీసం ప్రముఖ ఆలయాలలో లక్ష జ్యోతులు ప్రతి రాత్రి కనుల పండువగా వెలుగుతాయి. కార్తీక పున్న మి నాటికి, ఈ దీపాలు శివాలయాల్లో, కోటి దీపాలు అగును.

జ్యోతి శాస్త్ర గ్రంధాలలో,

1. సూర్యుడు – శ్రీ శివారాధన చేస్తాడు
2. చంద్రుడు - శ్రీ గౌరీ దేవిని సేవిస్తాడు.
3. కుజ - శ్రీ సుబ్రహ్మ ణ్య

4. బుధుడు - శ్రీ విష్ణువును ఆరాధిస్తారు.

5. గురువు - శ్రీ శివారాధన

6. శుక్ర - శ్రీ మహా లక్ష్మీ ఉపాసన చేస్తారు

7. శనికి - శ్రీ మహా దేవుని – శివారాధన

8. రాహువునకు – శ్రీ దుర్గ

9. కేతువునకు - శ్రీ మహా గణపతి ని ఆరాధిస్తారు.

జీవితంలో ఎదురయ్యే బాధాకర సమస్యలకు, బయటపడేందుకు, ఉపశమనం పొందేందుకు, శాంతి మార్గాలు అన్వేషించాల్సిందే. నిజానికి గ్రహాల ప్రభావంతో ఈతి బాధలు తప్పవు. నవ గ్రహాలలో, ఒక్క గ్రహం, దాని తాలూకు దోషం, ఆయా వ్యక్తులకు, మనః శాంతి లేకుండా చేస్తుంటాయి. అందువలన గ్రహ దోషం అనగా, భారతీయులు, దానికి తప్పక శాంతులు చేయించుకుంటూ ఉంటారు. ఈ జ్యోతి శాస్త్ర ఆధారంగా, మహర్షులు, ఈ కార్తీక మాసమంతా దీపాలు, వెలిగించటము, శివాభిషేకాలు, శివారాధనలు, శ్రీ రుద్ర హోమాలు నిర్దేశించారు.

ఈ దశమీ నాడు, పూర్వాభాద్రా నక్షత్ర వారు హోమం, అభిషేకం చేసుకుంటే, వీరికి వేశేష ధన యోగం కలిగి, మనః శాంతి కలుగుతుంది. ఈ దినం మంగళ వారం కనుక, కుజ దోషాలు సైతం నశిస్తాయి.

<u>**25 నవంబర్ – ఏకాదశి – బుదవారం – ఉత్తరా భాద్రా నక్షత్రం:**</u> తెల్లవారు జామున 5.52 వరకున్నది. ఈ ఏకాదశి కి బోధనైకాదశి అని నామం. ఈ దినం భీష్మ పంచక వ్రత దినం, పరమ పవిత్ర స్మార్త ఏకాదశి. ఉత్తరాభాద్రా నక్షత్రం, బుధవారం.

కార్తీక మాసంలో ప్రతి రోజూ, ఏకాదశి గొప్ప పండుగ విశేషంగ వస్తుంది. అంత గొప్ప మాసం కార్తీక మాసము.

భక్తులు పిలిచే ఓం నమః శివాయ మంత్రాలు, ఓంకార మహా నాదాలు, కైలాస గిరులను అంటుతాయి. ఉపాసనాశయులు – పరమ భక్తీ ప్రవృత్తులతో ఉంటారు. 3 ఆకుల బిల్వం స్వామికి సమర్పిస్తారు. ఏమిటి దీని అర్థం. బిల్వ దళంలో 3 ఆకులుంటాయి.

1 ఆకు -    సమ భావం సూచిస్తుంది.

2 వ ఆకు -    సహృద్ భావం సూచిస్తుంది.

3 వ ఆకు -    తత్త్వ జ్ఞానం సూచిస్తుంది.

ఈ పై 3 తత్త్వాలు కలసి, 3 చిగుళ్ళ మారేడు దళమై, పరిమళిస్తుంది. భక్తులు పగలంతా ఉపవాసాలతో, సాయంకాలం, సమయంలో, దీపాలతో అందరి వాకిళ్ళు శ్రీ పార్వతీ పరమేశ్వరులకు, శ్రీ లక్ష్మీ నారాయణులకు స్వాగతం పలుకుతుంటాయి.

**26. నవంబర్ – ద్వాదశి – రేవతి నక్షత్రం:** రేవతి నక్షత్రం రాత్రి 10 -29 వరకు గురువారం. ఈ దినం మహా మహిమోపెతమైన ద్వాదశి. ఇదియే, వైష్ణవ ద్వాదశి; మాద్వ ఏకాదశి. క్షీరాబ్ధి ద్వాదశి, యోగినీ ద్వాదశీ, క్షీరాబ్ధి పూజా పవిత్ర దినం.

శ్రీ విష్ణు భగవానునికి ప్రియమైన ఉసిరికి పెద్ద చెట్టు క్రింద నీడలో, తులసీ వృక్షాలు నాటబడి ఉంటాయి. ఉసిరి, తులసి, వృక్షాలను,శ్రీ లక్ష్మీ నారాయణులు గ పూజిస్తారు.

ఒక గ్రామం ఉంటే, ఆ గ్రామంలోని అనేక మంది కలసి, ఈ పూజలో పాల్గొంటారు.ఒక వంక ఆరు బయట తోటలో వంటల సువాసనలు, ఘుమ ఘుమ లాడుతుంటాయి. ఈ కార్తీక వన సమారాధన సందేశాత్మకంగా ఊరు, వాడా, పల్లె, పల్లెలో జరుగుతాయి. కులం గోత్రం, వర్ణం, చిన్నా, తారతమ్యం లేకుండా ఉసిరిక చెట్ల తోటలో, వృక్షాల నీడన, ఊరంతా కలసి, ఏక బంతి, వన భోజనాలు సాగుతాయి.

కార్తీక మాసంలో 30 రోజులు ప్రతి ఇంట వాకిలి, ప్రతి ఆలయాలలో, దీప శిఖలలో వెలిగి పోతుంటాయి. ఈ క్షీరాబ్ధి ద్వాదశి, తులసీ మాతను, విశేషంగా కొలిచే దినము. గొప్ప పర్వ దినము.

**27 నవంబర్ – శుక్రవారం – ద్వాదశి . 7.51 – త్రయోదశి- నక్షత్రం –అశ్విని రాత్రి- 1.03 వరకు**

ప్రత్యేకత: శివ ప్రదోష వ్రతం, శుక్రవారం, త్రయోదశి తిధి వస్తే, ఇది చాలా శక్తి వంతమైన దినము అవుతుంది. ప్రతి నేలా రెండు త్రయోదశిలు వస్తాయి. దీనినే ప్రదోష వ్రతం అంటారు. ఈ శుక్రవారం తో కూడిన శివ ప్రదోష వ్రతం. అందులోనూ కార్తీక మాసంలో రావటం, కార్తీక పూర్ణిమ ముందు వచ్చే ఈ శుక్రవారం అనంత విశేషమైనది. ఈ దినం హోమం అశ్వినీ నక్షత్రం

వారికి విశేష ధన యోగము ప్రసాదిస్తుంది. నక్షత్రం అశ్వినీ కనుక అనారోగ్యం తో బాధపడుతూ ఉంటే, ఈ దినం చేసుకునే, శివ ప్రదోష రుద్రాభిషేకము, వీరికి మంచి ఆరోగ్యము ప్రసాదించును. క్రానిక్ వ్యాధులు రానివ్వక కాపాడే శక్తి, శివ ప్రదోష వ్రతమునకున్నది. ఈ దినము, శివ శక్తుల సంపూర్ణ శక్తి తో నిండి ఉండి అభీష్టాలు త్వరగా, సిద్ధించును. దారిద్ర్యము దరి చేరనివ్వక, గొప్ప శక్తినిచ్చే వ్రతం, ఈ శుక్ర వారపు, శివ ప్రదోష రుద్రాభిషేకం. ఈ అభిషేకం, మతిమరుపు వ్యాధిని రానివ్వదు. కోపం, తొందరపాటుతనం తగ్గిస్తుంది. దరిద్ర్యం, వేదన, అశాంతి, తొలగించి, ధన యోగ సిద్ధిని ప్రసాదించును.

**28 నవంబర్ శని త్రయోదశి – భరణి నక్షత్రం:** శని త్రయోదశి శివ లింగమునకు, తైలాభిషేకం, ప్రత్యేకంగా అన్నాభిషేకం (v.v. స్పెషల్) దీనివలన అష్ట దారిద్ర్య బాధ, ఇంట్లో గొడవలు, ఆర్గ్యుమెంట్స్, ధన హీనత, అశాంతి తొలగి,కొత్త ఉత్సాహం ప్రవేశించును.రాగ ద్వేషాలు నశిస్తే, హృదయంలో, దయ, కరుణ ఉద్భవిస్తాయి. అలా ఉద్భవింపచేసే దయా మయులు శ్రీ మహా దేవులు వారు.

కార్తీక వన భోజనాలు: ఐకమత్యతను, గ్రామంలో అన్ని సమస్యలు, అందరూ పంచుకునే ఆత్మీయత, మంచి అంతరంగం, అన్నదమ్ముల వలె అందరితో అనుబంధం, ఇంతే కాదు, శక్తి కొలదీ, అందరం, కలసి మెలసి, మంచి పనులు చేయాలనే, చెట్టు నాటాలి. వృక్షాలను రక్షించండి. అన్నది సనాతన ధర్మం. **“వృక్షో రక్షతి, రక్షితః”** వృక్షాన్ని మీరు ముందు, చిన్న మొలకగా ఉన్నప్పుడు రక్షించండి. ఆ మొలకే వృక్షమై, మీ అందరినీ తన పుష్ప ఫలాలతో రక్షిస్తుంది. చెట్లు నాటడం సైతం శ్రీ మహాదేవ్ కి చాలా ప్రియమైనదే!

## భరణీ కార్తీక దీపం – మహాదేవులు

మహా జ్యోతి రూపంలో సాక్షాత్కరించిన రోజున, ఆ భరణీ నక్షత్రం నాడు, అరుణాచలం కొండ మీద అతి పెద్ద దీపం వెలిగిస్తారు. ఎన్నో వేల సంవత్సరాల నుండీ, ఈ అరుణాచల దీపోత్సవం, చాలా భారీ ఎత్తున నిర్వహించ బడుతున్నది.

ఈ ఉత్సవం, నవంబర్ 20 నుండి డిసంబర్ 30 వరకు, 10 రోజుల పాటు జరుగుతుంది. కార్తీక మాసంలో ఉత్తరాషాడ నక్షత్రం రోజున ప్రారంభమై, భరణీ నక్షత్రం రోజుకు ముగుస్తుంది.

10 వ రోజున, తెల్లవారుజామున శ్రీ స్వామి వారి గర్భగుడిలో భరణీ దీపం వెలిగిస్తారు. అదే రోజున, సాయంకాలం, 6 గంటలకు, శ్రీ అరుణాచలం పర్వతం పైన, ఒక మహా జ్యోతి వెలిగించబడుతుంది.

ఈ మహా జ్యోతి వెలిగించేందుకు, 10 అడుగుల ఎత్తు, 5 అడుగుల చుట్టూ కొలత గల, పెద్ద లోహ పాత్ర లో, 1001 kg ల స్వచ్ఛమైన ఆవు నేయి పోసి, 350 మీటర్ల పొడవైన, ప్రత్యేక మైన వస్త్రంతో తయారుచేసిన వత్తి వేసి వెలిగించబడుతుంది. ఈ జ్యోతి, ఏడు అడుగుల ఎత్తుకు, ఎగసి, ఆ ఉజ్జ్వల కాంతి, చుట్టు ప్రక్కల, 35 కిలో మీటర్ల వరకూ కనపడుతుంది. ఈ రోజు, లక్షలాది మంది, అరుణాచల గిరి ప్రదక్షినం చేస్తారు. శ్రీ అరుణాచల పర్వతము అర్ధనారీశ్వర రూపమనియు, ఆ దివ్యత్వమును, ప్రదక్షిణలు చేసిన, సాక్షాత్ శ్రీ శివ పార్వతులకు, ప్రదక్షిణలు చేసినట్లే నని, భారతీయుల పరిపూర్ణ విశ్వాసము. ఎత్తైన వృక్షాలతో, ఇరువురు ప్రక్కలా సుందరంగా, ఉన్న పూల వృక్షాలతో, మార్గమంతా విశాలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. గిరికి, 8 దిక్కులు అష్ట దిక్పాలకులకు, 8 శివాలయాలున్నవి. ఆది అన్నామలై లో బ్రహ్మ దేవుడు, శివలింగం ప్రతిష్ట చేశారు. ఇక్కడ అమ్మ వారి నామము, ఉన్నామలై అమ్మాళ్. గిరి ప్రదక్షిణంలో, ఎవరూ పాద రక్షలు ధరించరు. అందరూ, రోడ్డుకు, ఎడమవైపే నడుస్తుంటారు. రోడ్డుకు, కుడివైపున, ఇప్పటికీ, అనేక మంది, సిద్ధ పురుషులు, యోగి పుంగవులు, అదృశ్య రూపంలో, గిరి ప్రదక్షిణ చేస్తుంటారు. రోడ్డుకి కుడివైపున ప్రయాణిస్తే, వారికి అడ్డు వెళ్ళిన వారు అవుతామని, రోడ్డులో, కుడి వైపున భక్తులూ, తెలిసిన వారు ఎవ్వరూ వెళ్లరు. ఏ నెలైనా పౌర్ణమి నాడు, గిరి ప్రదక్షిణ చేసే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. గిరి ప్రదక్షిణ చేసిన వారు, తమకోట్ల జన్మ, భారం పాపాలు నశించినట్లు, తమకు తాము అదృష్టవంతులుగా భావింతురు.

**ఈ దినం స్పెషల్ మణి ద్వీపంలో:** శ్రీ భరణీ మహా జ్యోతి వెలిగించబడుతుంది. ఇది మహా అపూర్వమైనది. ఈ జ్యోతి వెలిగించుట వలన, సమస్త, శని దోషాలు తగ్గి, శాంతి కలుగుతుంది. ఎన్నో కష్టాలు పరిహారమగును. ఈ దినం ప్రత్యేక శివ హోమాలు జరుగును.

**29 నవంబర్ – చతుర్ధశి – ఆదివారం, కృత్తికా నక్షత్రం:** ఈ దినం కార్తీక శుద్ధ చతుర్ధశి. ఇది మామూలు చతుర్ధశి కాదు. రూప చతుర్ధశి అనగా కాలంలో ఈ దినం, ఈ సమయం, సాక్షాత్, శ్రీ జగన్మాత స్వరూపమే రూప చతుర్ధశి. ఈ దినం, ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం, త్రికాలాలలో, దేవికి అపూర్వమైన పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు జరుగుతాయి. రూప చతుర్ధశి దినము – ఈ దినమే సాక్షాత్ శ్రీ మాత స్వరూపము. ఈ దినం ఎవరు దేవిని పూజింతురో వారికి, మోక్షము తప్పక లభించి తీరును. అని శాస్త్రములు వచించుచున్నవి. ఈ దినం దేవిని శాస్త్రోక్తంగా ఆరాధించిన వారు, మరలా జన్మించరు.

ఉ: దేవికి మహాభిషేకములు, బిల్వార్చన, కమాలార్చన, బంగారు బిల్వాలతో అర్చనలు, జరుగును. ఇలా చాలా ప్రత్యేక పూజ. ఈ పూజ వలన రవి దశ, గురుదశ, శని దశ, కేతు దశ, రాహు దశ, మహా పీడలు, దోషాలు నశించి పోవును. గ్రహ దోషాల నుంచి ఈ పూజ ఎంతో శాంతి నిస్తుంది.

నవంబర్ 30 – కార్తీక మహా పూర్ణిమ – రోహిణీ నక్షత్రం పూర్తిగా ఉన్నది. జ్వాలా తోరణం – ధాత్రీ పూజ, శ్రీ గౌరీ దేవి కేశ బంధన వ్రత పుణ్య వ్రతం. శ్రీ తిరువన్నామలై కార్తీక మహా దీప ప్రజ్వలనము దినము ఈ దినము.

ఈ కార్తీక పౌర్ణమి – మహాదేవునికి, జగదంబకు, ఇరువురికీ, అత్యంత ముఖ్యమైన పర్వ దినము.

ఈ ఉదయం – శివ శక్తులకు, అపూర్వ అభిషేకాలు ఉ.10.30 గంటలకు ఏకాదశ శ్రీ రుద్ర హోమము, శ్రీ విజయ చాముండేశ్వరి దేవి ,శ్రీ చండీ సప్త శతీ హోమము.

మధ్యాహ్నం: 1 గం. కు మహా పూర్ణాహుతి జరుగుతుంది.

సాయంకాలం – శ్రీ అమృత మృత్యుంజయ హోమము, 7-30 గం. శాంతి కోసం శరీరంలో దాగి యున్న వ్యాధుల నిర్మూలన కోసం, ఈ హోమం జరుగును.

1 వ తేది డిసంబర్ – కార్తీక కృష్ణ పాడ్యమి – మంగళవారం- రోహిణి – ఉదయం- 8.21 వరకు, పిదప మృగశిర నక్షత్రం వస్తుంది. ఉదయం- అభిషేకం, మధ్యాహ్నం అభిషేకం, సాయంకాలం హోమం. తుంగభద్రా పుష్కరాలు సమాప్తి.

2 వ తేది డిసంబర్ – బుధవారం, విదియ సాయంత్రం – 4-47 వరకు, మృగశిర-ఉదయం 10.07 వరకు, తర్వాత ఆర్ద్ర నక్షత్రం వస్తున్నది.

ఆర్ద్రా నక్షత్రం సందర్భంగా – శ్రీ స్వామి వారికి "అన్నభిషేకము" ప్రత్యేక కార్యక్రమము జరుగును.

ఉ. రుద్రాభిషేకం, మధ్యాహ్నం. రుద్రాభిషేకము, సాయంకాలం – శ్రీ రుద్ర హోమం ఉండును.

3 వ తేది – గురువారం – తదియ, 2020, ఆర్ద్ర – ఉదయం 11.27 వరకు, తదుపరి, పునర్వసు నక్షత్రం వస్తుంది. తదియ సా. 5.27 వరకే. ఉదయం, రుద్రాభిషేకం, మధ్యాహ్నం- రుద్రాభిషేకం, సాయంకాలం- రుద్ర హోమము.

సంకష్ట చతుర్థి – శ్రీ గణేశ ప్రత్యేక అభిషేకం- హోమాలు.

4 వ తేది శుక్రవారం – సంకష్ట చతుర్థి – సా. 5.35 వరకు, పునర్వసు- 12.15 వరకు, పుష్యమి నక్షత్రం 12.16 కు వస్తుంది. ఉదయం శ్రీ గణేశ స్పెషల్ పూజ, శ్రీ శివ అభిషేకములు జరుగును.

5 వ తేది శని వారం, పంచమి సా. 5.13 వరకు, పుష్యమి నక్షత్రం, పగలు 12.36 వరకు తర్వాత ఆశ్లేషా నక్షత్రం.

శని దోష నివారణకు, శివ అభిషేకాల పంచామృత ప్రత్యేక అభిషేకాలు, సాయంకాలం 7 గం. హోమములు.

6 వ తేది ఆదివారము – షష్ఠి సా. 4.21 వరకు, ఆశ్లేష, పగలు 12.26 వరకు మాత్రమే. శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి, విశేష అభిషేకాలు, చందనాలంకారము, సాయంకాలము శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక మూల మంత్ర హోమం తో మరియు శ్రీ రుద్ర హోమము, నాగ శాంతికై ఆశ్లేష పూజ. ఇవన్నియు చాలా చాలా ప్రత్యేక కార్యక్రమములు.

6 వ తేది ఆదివారం, 2020, షష్టి తిధి- సా 4.21 వరకున్నది. పిదప, సప్తమి. నక్షత్రం- మఖ నక్షత్రము వస్తున్నది. ఈ దినం అపూర్వ పర్వ దినం. ఆదివారం రోజు షష్టి వస్తే, ఇది చాలా అదృష్టములు తెస్తుంది. ఈ దినం భాను షష్టి పర్వ దినం.

7 వ తేది, డిసంబర్- సోమవారం- నక్షత్రం – మఖ ఉ. 11.55 వరకు, తర్వాత, పూర్వ ఫల్గుని నక్షత్రం. శివ ప్రీతికరమైన ఈ సోమవారము ఉ. రుద్రాభిషేకములు, మ. రుద్రాభిషేకములు సా. రుద్రాభిషేకములు మరియు రుద్ర హోమము, రెండూ జరుగును.

8 వ తేది డిసంబర్, 2020, కార్తీక కృష్ణ పక్షం తిధి- అష్టమి- మంగళ వారము, నక్షత్రము – పూర్వ ఫల్గుణీ, ఉ. 11.oo వరకు పిదప నక్షత్రం – ఉత్తర ఫల్గుణీ వచ్చును. ఈ దినం ఇంద్ర సావర్ణిక మన్వంతర దినం. ఉ. శ్రీ రుద్రాభిషేకములు, మ. శ్రీ రుద్రాభిషేకములు, సా. 7 గం. శ్రీ రుద్ర హోమము. జరుగును.

9 వ తేది,బుధవారం – కార్తీక కృష్ణ పక్ష బుధవారము. నక్షత్రం – ఉత్తర ఫల్గుణీ- ఉ. 9.47 వరకు, తిధి- నవమి. ఉ. రుద్రాభిషేములు, మ. రుద్రాభిషేకములు, సా. రుద్రాభిషేకం & శ్రీ రుద్ర హోమము.

10 వ తేది గురువారము – ఉపవాస దినము.

తిధి- దశమి ఉ. 9.27 వరకు, 9.28 నుండి ఏకాదశి

నక్షత్రం – హస్త ఉ. 8.18 వరకు; 8.19 నుండి చిత్త నక్షత్రం వస్తుంది.

ఉ. శ్రీ రుద్రాభిషేకము, ప్రత్యేక పూజ

మ. శ్రీ రుద్రాభిషేకం. ప్రత్యేక పూజ

సా. శ్రీ రుద్రాభిషేకం , ప్రత్యేక పూజ + శ్రీ గణేశ, శ్రీ రుద్ర, దుర్గా హోమములు, పూర్ణాహుతి ఉండును. మహా హారతి సేవలు, మంత్ర పుష్పం విశ్వ శాంతి ప్రార్ధనలు.

ఈ దినం శ్రీ దక్షిణా మూర్తి ప్రత్యేక పూజ జరుగును.

11 వ తేది, డిసంబర్, 2020 శుక్రవారం

తిధి – ఏకాదశి ఉ. 7.13 వరకు మాత్రమే ఉన్నది. తర్వాత, ద్వాదశి. 7.14 ని. నుండి వస్తున్నది.

నక్షత్రం – స్వాతి నక్షత్రం – ఉ. 5.04 వరకు, తదుపరి. విశాఖ నక్షత్రం వస్తున్నది.

ఉ. శ్రీ గణేశ పూజ రుద్రాభిషేకం – ప్రత్యేక బిల్వార్చన

మ. శ్రీ గణేశ పూజ రుద్రాభిషేకం – ప్రత్యేక బిల్వార్చన

సా. శ్రీ గణేశ పూజ, రుద్రాభిషేకం విశ్వ శాంతి ప్రార్ధనలు

శుక్రవారం కనుక, విశేషంగా, శ్రీ దేవీ పూజ జరుగును. సాయంకాలం, శ్రీ గణేశ మోదుక హోమము, శ్రీ రుద్ర శ్రీ దుర్గా దేవి హోమములు జరిగి, పూర్ణాహుతి సమర్పణ జరుగును. మహా మంగళ కార్తీక దీప సేవలు, మంత్ర పుష్పము, ప్రత్యేకంగా విశ్వశాంతి ప్రార్ధనలు.

<u>12 వ తేది, డిసంబర్, 2020 శనివారం.</u>

తిధి – త్రయోదశి రాత్రి 2.31 వరకు

నక్షత్రం – విశాఖ ఉ. 3.26 వరకు.

1. ఈ దినం ధన్వంతరి జయంతి.
2. ప్రదోష పూజ దినం
3. శని త్రయోదశి – ప్రత్యేక హోమములు, శని త్రయోదశి సందర్భంగా జరుగును.

ఉ. – శ్రీ గణేశ పూజ, అభిషేకం, శ్రీ రుద్రాభిషేకం ప్రత్యేకంగా

మ. – శ్రీ గణేశ పూజ, అభిషేకం, శ్రీ రుద్రాభిషేకం ప్రత్యేకంగా

సా. – శ్రీ గణేశ పూజ, అభిషేకం, శ్రీ రుద్రాభిషేకం, ప్రత్యేక ధన్వంతరీ హోమం also.

సా. 7.30 నుండి, శ్రీ గణేశ మోదుక హోమము, శ్రీ రుద్ర హోమము, ప్రత్యేక శని త్రయోదశి, ప్రదోష పూజా హోమము, ఎప్పుడు శివారాధన ప్రారంభం చేస్తారో, భయం, కోపం, ఆందోళన, దారిద్ర్యం, మనస్సులో చీకటిని ఈ నాటి పూజ హోమము ద్వంసం చేస్తాయి. ఈ నెలంతా, స్వామి వారికి, దేవీ అమ్మగారికి, ఎన్నో ఎన్నో దీపాలు వెలిగించి, దైవానికి సమర్పిస్తారు. దీని వలన,అంతః చీకటి పటా పంచలగును.

<u>13 వ తేది డిసంబర్ 2020</u>

తిధి – చతుర్ధశి – రాత్రి 12.18 వరకున్నది.

నక్షత్రం – రా. 1.54 వరకున్నది.

వారం – ఆదివారం, మాస శివ రాత్రి, ఈ మాసానికి ఈ రోజే శివ రాత్రి. కార్తీక మాసం చివరి రోజులు, విశేషంగ అన్నీ కార్యక్రమములుండును.

ఉ. శ్రీ గణేశ పంచామృత అభిషేకం, శ్రీ రుద్రాభిషేకం పూజ- విశ్వ శాంతి పూజలు

మ. శ్రీ గణేశ అభిషేకం, శ్రీ రుద్రాభిషేకం పూజ – ప్రత్యేక విశ్వ శాంతి పూజలు.

సా. శ్రీ గణేశ శ్రీ రుద్రాభిషేకం – శ్రీ గణేశ హోమము శ్రీ రుద్ర హోమము, శ్రీ దేవీ దుర్గా సూక్త హోమం, శ్రీ మహా లక్ష్మి అనుగ్రహం కోసం ప్రత్యేక దేవీ హోమము.

అనురాధా నక్షత్ర దోష నివారణకు, పూజ, హోమము, ప్రత్యేకంగా జరుగును.

విశ్వశాంతి హోమాలు, శాంతి ప్రార్ధనలు, పంచ భూత శాంతి హోమములు, అగ్ని ప్రమాదాలకు శాంతి హోమము, చతుర్ధశి తిధి శాంతి హోమాలు, దశ శాంతులు, హోమము, పూర్ణాహుతి, పిదప, దివ్య హారతులు, మంగళ హారతులు జరుగును.

**<u>14 వ తేది, డిసంబర్ 2020- కార్తీక మాసం చివరి దినము- అమావాస్య</u>**

తిధి – కార్తీక కృష్ణ పక్ష అమావాస్య – సోమవారము, భారతదేశంలో శివాలయాలు, ఈ రోజు భక్త జనుల సందోహాలలో కిటకిట లాడు తుంటాయి.

1. ఈ దినం తిధి – కార్తీక అమావాస్య మహా పర్వ దినము.
2. వారం – సోమవారం రావటం చాలా స్పెషల్ గ ఉంది.
3. నక్షత్రం – జ్యేష్ట – రాత్రి. 12.33 వరకున్నది.

ఈ ఉదయం- 11 సార్లు, ఏకాదశి వార పంచామృత రుద్రాభిషేకాలు, ప్రత్యేక బిల్వార్చానము, ఈ పూజ విశ్వ శాంతి కోసం, చాలా చాలా ప్రత్యేకంగా జరుగును.

మద్యాహ్నం. శ్రీ స్వామి వారి, మరలా ప్రత్యేక రుద్రాభిషేకాలు.

మద్యాహ్నం – ప్రత్యేక పూజ, 'చతుర్వేద మంత్రాలతో గంగా జలాలు, కలశం లో పోసి, ఆ జలాలు, పూజించి, ఆ జలాలు శక్తివంతం చేసి, మానసికంగా, ఈ చతుర్వేద జలాన్ని, ఇక్కడి నుండి యే మీ యింటి పై చల్లుతున్నారు. దాని వలన, మీ యింటి కున్న దోషాలు, వాస్తు

దోషాలు, ధన హీనత, అశాంతి బాగా తగ్గుతాయి. దీనిని అమావాస్య రోజు మాత్రమే చేస్తారు. దీనికి “ప్రత్యేక ఉదక శాంతి వేద మంత్ర మహా పూజ” అంటారు.

చతుర్వేదాలు పారాయణం చెస్తూ, గంగా జలాలను శక్తివంతమైన మంత్ర పూరిత జలాలుగా చేసి, ఎంత దూరంగా ఉన్నా, ఇక్కడి నుండే, ఆ దిక్కుకు, దర్భతో చల్లుతారు. దాని వలన ఎన్నో ఎన్నో దోషాలు పరిహారమగును.

సాయంకాలం – కార్తీక అమావాస్య రాత్రి కనుక, శ్రీ నీల కంఠ మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక బిల్వార్చనలు,అత్యంత ప్రత్యేక రుద్ర హోమాలు, విశ్వ శాంతి ని ప్రార్ధిస్తూ, అనుగ్రహించమని వేడుకునే హోమాలు, దశ శాంతి హోమాలు విశ్వ శాంతి హోమాలు, పూర్ణాహుతి జరిగి, అనేక జ్యోతులలో మంగళ హారతులు జరుగును. చివరగా, విశ్వ శాంతికై, వేద మంత్రాలతో, ప్రత్యేక ప్రార్ధనలు, పుష్పాంజలు జరుగును. ఈ కార్తీక మాసంలో, ప్రతి సం. ప్రత్యేక ఏమనగా ఈ సంవత్సరం రాహువు, కేతువు దోషాలు, అన్నీ నక్షాత్రాలకు దాదాపు పీడించ బోవు చున్నది. అందు కోసం, ఈ 30 రోజులలో, మొదటి రోజు నుండి ఏ నక్షత్రము, ఏ రోజు వస్తుందో, దానిని గుర్తించి, ఆ దినం కేవలం ఆ నక్షత్రానికి మాత్రమే, భక్తులకు ఈ మాసం ఏ హాని కలగకుండా, ఉండాలని, ఆ దినానికి, ఆ ఒక్క నక్షత్రానికి మాత్రమే ప్రత్యేక దోష శాంతి హోమం జరుగ బోవు చున్నది. భక్తులకు, ఇంతమంచి అవకాశం మరలా దొరకదు. వారి వారి నక్షత్రాలకు, ఆయా దినంలో ప్రత్యేక పూజ హోమం చేసుకుంటే, చాలా శక్తి కలుగుతుంది. ఈ నెల రోజులు, మొత్తం, 90 + అపుడప్పుడు 11 సార్లు, ఒక్కొక్క రోజు రుద్రాభిషేకాలు 5 సార్లు జరుగుతాయి. అనగా 55 సార్లు మొత్తం 145 రుద్రాభిషేకాలు, మన పేరు మీద కార్తేక మాసంలో జరిగితే, ఎంత ఘోర ఆపద మీద పడబోతున్నా, మహాదేవులు కాపాడుతారు. ఇక 30 రోజులు, ప్రతి రొజు ప్రదోష సమయంలో హోమాలు, ఈ పుణ్యం వర్ణింప ఎవరికీ తరం కాదు. 30 రాత్రులు – 30 ప్రత్యేక హోమాలు. అమావాస్య రాత్రి – ఉదక శాంతి ప్రత్యేక పూజ జరుగును.

ఈ వేద మంత్ర ఉదక శాంతి గంగా జలాలు, పూజ తర్వాత ఆకాశం పైకి చల్లుతారు. ఇందుకు దివ్య దేవతలు సంతోషిస్తారు. అందరి పిత్ర దేవతల కోసం, south వైపు, దర్భ

కూర్చతో ఈ జలాలు దక్షిణ దిక్కుకు చల్లితే, వారు పరమ సంతృప్తి నొందు తారు. క్రిందికి చల్లుతారు. బినీత్ worlds, క్రింద లోకాలు వారు ఆనందిస్తారు. పవిత్రులగుదురు. అన్ని అన్నీ 8 దిక్కులకు, జలాలు ప్రోక్షిస్తూ, ఈ పూజ చేయించు కున్న వారికి, వారి పితృ దేవతలకు, శాంతి కలగాలని వేద మంత్రాలు చదువుతారు. మీ గృహాలపై ఈ జలాల సూక్ష్మ శక్తి పని చేసి శాంతి నిస్తుంది. సకల శుభాల నిస్తుంది, మీ పిల్లలు, మీ యొక్క భవిష్యత్ ఉజ్వలం చేస్తుంది. అనారోగ్యాలు ఉపశమిస్తాయి. మనస్సు ప్రశాంతమవుతుంది. విశ్వంలో, పశు, పక్ష్యాదులకు, మానవులకు, ఆ ప్రకృతికి అందరికీ, ఎనలేని లభింమపచేసే ఈ పూజ ప్రత్యేకంగా మీ క్షేమం కోసమే, కేవలం మీ మేలు కోసమే జరుగుతున్నది. ఈ పూజలో మాత్రం తప్పక పాల్గొని మేలు పొందండి.

| క్రమ సం. | తిధి | తేది | నక్షత్రం | వారం |
|---|---|---|---|---|
| 1 | కార్తీక శుక్ల పాడ్యమి | నవంబర్ 16 | అనురాధా | సోమవారం |
| 2 | కార్తీక శుక్ల విదియ | నవంబర్ 17 | జ్యేష్ట | మంగళ వారం |
| 3 | కార్తీక శుక్ల చవితి | నవంబర్ 18 | మూల | బుధ వారం |
| 4 | కార్తీక శుక్ల పంచమి | నవంబర్ 19 | పూర్వాషాడ | గురువారం |
| 5 | కార్తీక శుక్ల షష్టి | నవంబర్ 20 | ఉత్తరాషాడ | శుక్ర వారం |
| 6 | కార్తీక శుక్ల సప్తమి | నవంబర్ 21 | శ్రవణము | శని వారం |
| 7 | కార్తీక శుక్ల అష్టమి | నవంబర్ 22 | ధనిష్ఠ | ఆది వారం |
| 8 | కార్తీక శుక్ల నవమి | నవంబర్ 23 | శతబిషము | సోమవారం |
| 9 | కార్తీక శుక్ల దశమి | నవంబర్ 24 | పూర్వాభాద్ర | మంగళ వారం |
| 10 | కార్తీక శుక్ల ఏకాదశి | నవంబర్ 25 | ఉత్తరాభాద్ర | బుధ వారం |
| 11 | కార్తీక శుక్ల ద్వాదశి | నవంబర్ 26 | రేవతి | గురువారం |
| 12 | కార్తీక శుక్ల ½ day త్రయోదశి | నవంబర్ 27 | అశ్విని | శుక్ర వారం |
| 13 | కార్తీక శుక్ల ½ day త్రయోదశి | నవంబర్ 28 | భరణి | శని వారం – అరుణాచల దీప దినము |
| 14 | కార్తీక శుక్ల చతుర్దశి | నవంబర్ 29 | కృత్తిక | ఆది వారం |
| 15 | కార్తీక శుక్ల పౌర్ణమి | నవంబర్ 30 | రోహిణి | సోమవారం |

| క్రమ సం. | తిథి | తేది | నక్షత్రం | వారం |
|---|---|---|---|---|
| 16 | కార్తీక కృష్ణ పాడ్యమి | డిసెంబర్ 1 | రోహిణి + మృగశిర | మంగళ వారం |
| 17 | కార్తీక కృష్ణ విదియ | డిసెంబర్ 2 | ఆర్ద్రా | బుధ వారం |
| 18 | కార్తీక కృష్ణ తదియ | డిసెంబర్ 3 | పునర్వసు | గురువారం |
| 19 | కార్తీక కృష్ణ చవితి | డిసెంబర్ 4 | పుష్యమి | శుక్ర వారం |
| 20 | కార్తీక కృష్ణ పంచమి | డిసెంబర్ 5 | ఆశ్లేష | శని వారం |
| 21 | కార్తీక కృష్ణ షష్టి | డిసెంబర్ 6 | మఖ | ఆది వారం |
| 22 | కార్తీక కృష్ణ సప్తమి | డిసెంబర్ 7 | పూర్వ ఫల్గుణి | సోమవారం |
| 23 | కార్తీక కృష్ణ అష్టమి | డిసెంబర్ 8 | ఉత్తర ఫల్గుణి | మంగళ వారం |
| 24 | కార్తీక కృష్ణ నవమి | డిసెంబర్ 9 | హస్త | బుధ వారం |
| 25 | కార్తీక కృష్ణ దశమి | డిసెంబర్ 10 | చిత్త | గురువారం |
| 26 | కార్తీక కృష్ణ ఏకాదశి+ద్వాదశి | డిసెంబర్ 11 | స్వాతి | శుక్ర వారం |
| 27 | కార్తీక కృష్ణ త్రయోదశి | డిసెంబర్ 12 | విశాఖ | శని వారం |
| 28 | కార్తీక కృష్ణ చతుర్దశి | డిసెంబర్ 13 | అనురాధా | ఆది వారం |
| 29 | కార్తీక కృష్ణ అమావాస్య | డిసెంబర్ 14 | జ్యేష్ఠ | సోమవారం |

ఈ మాసం లో నుండి, రాహువు, ప్రతి పనులూ, జరగనివ్వకుండా, అన్నింటికీ ఆటంకాలు కలిగించును. కొన్ని సార్లు, కేతువు అనుకూలించినా తర్వాత చాలా ప్రతికూలం కూడా ఉంది. కనుక, కార్తీక మాసంలో మీ నక్షత్రం రోజున జన్మ నక్షత్ర శాంతి హోమము తప్పక ఇండివిజ్యువల్ గ చేయించుకొన్న కొన్ని ఆపదలు దరి చేరవు.

Note: కుజ ప్రభావం మీపై చూపించకుండా ఉండాలంటే ఈ సం. అంతా ముఖ్యంగా మంగళ, శని వారాలు, రెడ్ డ్రెస్ ధరించకండి.

భారతీయ కాలమానం ప్రకారం, యజ్ఞం చేసే సమయానికి, ఈ నక్షత్రం ఉంటుందో, అది లెక్కలుకట్టి, ఆ నక్షత్రం మీ నక్షత్రమే అయితే ఆ సమయంలో వ్యక్తిగతంగా మీరు చేసుకొనే హోమం మీకు అదృష్ట యోగం తెచ్చి పెడ్తుంది. అప మృత్యువు దరి చేర నివ్వదు. మీ

అందరికీ, మరియు ప్రపంచంలో, అంతా శాంతి నిండాలని, కార్తీక మాసంలో పూజలు, దీప ప్రజ్వలనములు, యజ్ఞాలు, జరుగబోవుచున్నవి. ఈశ్వరుని కి పూజ చేసిన వారికి ఎన్నటికీ ఏ ఆపదా దరి చేరబోదు. మహా జ్యోతిష్యుని జ్ఞానం కలిగిన, పండిత బృందం సలహాల ననుసరించియే, ఈ కార్యక్రమములు విశ్వ శాంతికి జరుగుచున్నవి. మీకు, వ్యక్తిగతంగా భాధలుంటే ఈ పూజల్లో, యజ్ఞాల్లో, పాల్గొని, మీ కష్టాలు తొలగించుకొని, సర్వ శుభాలు పొందగలరని ఆ మహా దేవ దేవుడుని ప్రార్ధిస్తున్నాము.

వేద మండలి, బెంగుళూరు

మణి ద్వీపం, సౌత్ ఇండియా

పెనుశిల క్షేత్రం.